తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
శుక్రవారం
10 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :



## జిల్లాకు ద్వితీయ స్థానం



- సమాచార హక్కు చట్టం సమస్యలు పరిష్కరించడం లో జిల్లాకు ద్వితీయ స్థానం
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్

2



## సిద్ధంగా ఉండలి

మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 09(జనం సాక్షి ): మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులకు సూచించారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన హన్వాడ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేయాలనీ కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువ ఉందని, ఎన్నికల్లో

..మిగతా 2లో



2

ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

2లో

## కోర్టు స్టేతో ఆగిపోయిన నామినేషన్లు

**మొదటి రోజు ఒకే నామినేషన్**

**మల్దకల్ అక్టోబర్ 9 (జనంసాక్షి)**

ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయింది. అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి గ్రామాలకు రిటర్నింగ్ అధికారులను పంపించి నామినేషన్ల ప్రక్రియను గురువారము

..మిగతా 2లో

# ఉరు రా కల్లు లొల్లి..



**ఒక్క కల్లు సీసాకు పది రూపాయలా..**

**ధర తగ్గేదేలే అంటున్న గౌడన్నలు..**

**చిలప్ చేడ్,అక్టోబర్ జనంసాక్షి :**

మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు కల్లు కొరకు ఆందోళన మొదలెట్టారు మండలంలో ఇప్పటివరకు ఐదు రూపాయలు ఉన్న కల్లు సీసాను ఒకేసారి పది రూపాయలు చేయడం కుదరదని.ధరను పెంచొద్దని కల్లు దుకాణాల యజమానులను ప్రజలు కోరుతున్నారు. మండలంలో కల్లు సీసాకు పది రూపాయలు పెంచొద్దని మండల కేంద్రమైన చిలప్ చేడ్, చండూర్, చిట్కుల్, గౌతాపూర్ బండపోతుగల్, అజ్జమర్రి గ్రామాల్లోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ గ్రామాల్లో అక్టోబర్ ఒకటో తేదీ నుండి కల్లు అమ్మకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు, రైతులు

..మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన
# అందరూ సిద్ధంగా ఉండలీ

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు విజయ అవకాశలు ఎక్కువ ఉన్నాయని తెలిపారు. ప్రజలకి బాకీ కార్డును ఇచ్చి ప్రభుత్వం చేసిన మోసం వివరించాలని చెప్పారు. పదేండ్ల కాలంలో గ్రామం.. మండలంలో చేసిన అభివృద్ధి.. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకి వివరించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సమావేశం లో మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్, పార్టీ మండలం అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, సీనియర్ నాయకులు చెన్నయ్య,లక్ష్మయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు స్టేతో ఆగిపోయిన నామినేషన్ల ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు బ్రేక్ పడింది. మండలంలోని ఐదు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా కేవలం తాటికుంట నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి కుమార్ కు ఐఎన్సి పార్టీ నుండి చంద్రశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం నుంచి 10 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు అధికారులు నామినేషన్ కేంద్రాల్లో ఉండగా మొదటి రోజు ఒకే నామినేషన్ దాఖలయింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తుది నిర్ణయం తీసుకునే వరకు ఎలాంటి నామినేషన్లను తీసుకోకూడదని అధికారులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ జెడ్పిటిసి, ఎంపీటీసీ ఆశావహాలు ఆశలు నిరాశలయ్యాయి.

## ఉపాధ్యాయుడు వేణుగోపాల్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**– కేసు నమోదు చేసిన ఎస్ఐ ఆర్ శేఖర్**

మానవపాడు, అక్టోబర్ 9, (జనం సాక్షి,) : రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూల్ పట్టణంలోని రేణుక హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయుడు బి ఎన్ వేణుగోపాల్ ను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గురువారం పరామర్శించారు. ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు వేణుగోపాల్ మానవపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అలంపూర్ చౌరస్తాలో మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఫిర్యాదురాలు



బి ఎన్ సంధ్యారాణి భర్త పేరు వేణుగోపాల్ ఉండవల్లి గ్రామం.. తేదీ 07-10- 2025 నాడు రాత్రి 8:05 సమయంలో తన భర్త వేణుగోపాల్ అలంపూర్ చౌరస్తా నుండి ఉండవెల్లికి వస్తు మార్గమధ్యన ఎంపీ దాబా అలంపురి చౌరస్తా సమీపంలో వారి కారు నంబరు AP 39RJ 9428 గల బండిని రోడ్డు పక్కకు ఆపి ఫ్రెండ్స్ తో మాట్లాడుదాం అనుకొని నిలబడి రోడ్డు పక్కన ఉండగా అంతలోనే AP 39FG 0532 గల బైక్ రైడర్ నడుపుకుంటూ వచ్చి నిలబడి ఉన్న వేణుగోపాలకు టక్కరి ఇవ్వగా వేణుగోపాల్ కు ఎడమ కాలికి పెదవులపై నడుముకు పలుచోట్ల రక్త గాయాలు అయి రోడ్డుపై పడి ఉండగా అక్కడి నుంచి తన ఫ్రెండ్స్ కర్నూల్ రేణుక హాస్పిటల్ కి తరలించారని, ఇట్టి విషయం గురించి ఫిర్యాదురాలు ఉండవెల్లి పొలిటిషన్ కొచ్చి తగు చర్య గురించి బైక్ నెంబరు AP 39 FG 0532 గల బైకు రైడర్ పై చట్టారీత్యా చర్య గురించి ఫిర్యాదు ఇవ్వగా, ఉండవేల్లి ఎస్సై ఆర్ శేఖర్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించడమైనదని గురువారం తెలిపారు.

## ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

భూత్పూర్ అక్టోబర్ 09(జనంసాక్షి): జడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి దశ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం భూత్పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జడ్పిటిసి ఎన్నిక, అన్న సాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం క్లస్టర్ లో ఎం.పి.టి.సి ఎన్నిక నామినేషన్ల స్వీకరించు ప్రక్రియనుపరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించి రిటర్నింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకూ ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఊరు రా కళ్ళు లొల్లి..



(మొదటి పేజీ తరువాయి)

చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మండలం లో ఇంత జరిగినా ఎక్సైజ్ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు వాపోతున్నారు. చిలప్ చేడ్ మండలంలో ఇప్పటివరకు ఐదు రూపాయలు ఉన్న కల్లు సీసాను ఒకేసారి పది రూపాయలు చేయడం కుదరదని కరాకండిగా చెప్పుతున్న ప్రజలు మండలంలోని గౌడ కులస్తులు అందరూ కావలసి ఒక యూనిటీగా ఏర్పడి పది రూపాయలు సీసా అయితేనే అమ్ముతామని లేదంటే కళ్ళు అమ్మ ప్రసక్తే లేదని అంటున్నారు. ప్రజలు మాత్రం ధరను పెంచొద్దని కల్లు దుకాణాల యజమానులను కోరుతున్నారు. కనీసం ఒక సీసాకు ఒక్క రూపాయి లేదా రెండు రూపాయలు పెంచాలి కానీ ఒకేసారి సీసాకు ఐదు రూపాయలు పెంచడం సరైన పద్ధతి కాదని అంటున్నారు. ఈ గ్రామంలో కల్లు అమ్మకపోవడంతో మహిళలు, వృద్ధులు, రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది అయితే బస్సులపై, ఆటోలపై వెళ్లి పక్క మండలం నుంచి కల్లు తెచ్చుకుంటున్నారు.

**లాభాలు రావడం దంటున్నా గౌడన్నలు..**

ఈ కల్లు దుకాణాలపైన ఎక్సైజ్ అధికారులు వచ్చి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపైన కల్లు దుకాణాల యజమానులను వివరణ కోరగా.ఒక సీసాకు ఐదు రూపాయలు కల్లు అమ్మడంతో మాకు సరియైన లాభాలు రావడంలేదని అందుకోసం మండలంలోని అన్ని దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేసి పది రూపాయల అమ్మాలని ఒప్పుకున్నము. సరే ఏది ఏమైనా సరే కాని ఇప్పటికైనా ఏదో ఒక ధరతో కల్లు అమ్మాలని ప్రజలు, వృద్ధులు కోరుతున్నారు.

## స్థానిక ఎన్నికల పై చర్చించిన కాత్యాయని

**నారాయణపేట జిల్లా ప్రతినిధి**
**అక్టోబర్ 9 (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలుజెడ్పిటిసి, ఎంపిటిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు పీ. కాత్యాయని దేవి అధికారులతో చర్చించారు. గురువారం నారాయణపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఛాంబర్ లో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, తదితరులు పాల్గొన్నారు.

### బిసిల నోటి కాడి ముద్దను
# అగ్రవర్ణాలు లాక్కోవడం అన్యాయం



**సారంగీ లక్ష్మి కాంత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**తెలంగాణా పద్మశాలి సంఘం**

**మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 09(జనం సాక్షి ):**
బి సి లకు స్తానిక ఎలక్షన్స్ లో తెలంగాణా ప్రభుత్వం తీసుకొచ్చిన పంచాయతి రాజ్ సవరణ జిఓనే9ను కొట్టివేస్తూ గురువారం నాడు తెలంగాణా హై కోర్ట్ ఇచ్చిన స్టే, జి ఓ నే 9ను రద్దు చెయ్యాలంటూ కోర్ట్ కి వెళ్ళిన రెడ్డి జాగృతి నేతల తీరు ఎంతో కాలంగా రాజ్యదికారం కోసం ఎదురు చూస్తున్న బి సి ల నోటి కాడి ముద్దను లాక్కునట్టు వున్నది. ఇది తెలంగాణా బి సి సామజిక వర్గానికి జరిగిన తీవ్రమైన ద్రోహంగా అభివర్నిచాల్సి ఉన్నది. బీసిల దశాబ్దాల కలగా ఉన్న రాజ్యదికరం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో నేరవేరుతుంది అనే ఆశను నిర్వీర్యం చేస్తూ అగ్రవర్ణాలు తాము చేసిన కుట్రలో మరోసారి బి సి సామజిక వర్గం బలి అయినట్టు ఉంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం అయిన బి జే పి తో పాటు, ఎలాంటి మద్దతు తెలపని బి ఆర్ ఎస్ పార్టీ, జిఓను కొట్టివేయ్యలంటూ కోర్ట్ కి వెళ్ళిన రెడ్డి జాగృతి నాయకులూ అందరు బాద్యులే. బిసి సమాజం వీరిని ఎన్నటికి క్షమించదు. రేపటి నుండి రాబోయే ప్రతి రోజు ప్రజా క్షేత్రం లో వీరిని నిలదీయాల్సిన అవసరం బి సి సమాజానికి ఎంతైనా ఉంది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము కోసం వువేత్తున పోరాటం చేసిన స్పూర్తి తోనే రాజ్యదికారం దిశగా బి సి సామజిక వర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికలో బీజేపీ విజయానికి కృషి చేయాలి

చారకొండ, ఆగస్టు 9 (జనంసాక్షి) మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు చలమోని కృష్ణ ఆధ్వర్యంలో గురువారం నాడు బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు దుర్గ ప్రసాద్, ఉపాధ్యక్షులు సైదులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని చారకొండ మండలంలోని అన్ని స్థానాలలో అభ్యర్థులను నిలబెడుతూ వారి విజయానికి అందరూ సైనికుల్లా పనిచేయాలని వారు కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలలో మన విజయకేతనం ఎగిరివేయాలని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకమని



## జిల్లాకు ద్వితీయ స్థానం

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 9 (జనంసాక్షి ):**
సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో... బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పి ఐ ఓ ,బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ



కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ క్రమం లో... గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా ద్వితీయ అవార్డు ను అందుకున్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ... పెండింగ్ లేకుండ వ్యవహారిస్తున్నందుకు గాను బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా మెదక్ జిల్లా ఎంపీక అయిన సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ అవార్డు ను తీసుకున్నారు. జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డు లు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దిశా నిర్దేశం లో వివిధ శాఖల అధికారులు గా పని చేయడం గర్వం గా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పటికప్పుడు సమాచార హక్కు చట్టం దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని... పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా... లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని... ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## జెడ్పిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు



చారకొండ, అక్టోబర్ 9 ( జనంసాక్షి)
మండల కేంద్రంలోని జెడ్పిటిసి స్థానానికి అగ్రహారం తాండ గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ చందూలాల్ గురువారం నామినేషన్ వేసినట్లు ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రము అందుబాటులో లేకపోతే నామినేషన్ ఫారం లోనే గెజిటెడ్ అధికారితో సంతకం చేసి సమర్పించలచో అట్టి నామినేషన్ ఫారం కూడా చెల్లుబాటు అవుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సి చంద్రశేఖర్**



**సదాశివపేట అక్టోబర్ 9(జనం సాక్షి)** రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశం గురువారం నాడు పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో మాజీ అధ్యక్షులు బోడపల్లి శంకరప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సంగారాష్ట్ర జనరల్ సెక్రెటరీ సి చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రెటరీ మురళీధర్, జిల్లా కోశాధికారి బసవేశ్వర్, ఆర్సిపూర్ జనరల్ సెక్రెటరీ,ఎన్నికల అధికారి సిహెచ్ రాములు హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా అనుకున్నారు. అధ్యక్షునిగా నిమ్మాయిల మల్లేశం, జనరల్ సెక్రెటరీగా తుక్కుదాస్ నెల్లి, కోశాధికారిగా సి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షునిగా కే బుచ్చప్ప, ఉపాధ్యక్షు లుగా ఎస్ సత్యనారాయణ, ఏం నిర్మల, జాయింట్ సెక్రటరీగా భీమప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ మల్లేశం, ప్రచార కార్యదర్శిగా బి కాశీ నాథం, జిల్లా కౌన్సిలర్‌గా పి వీరప్ప, చిక్కుర్తి అంబయ్య, అంబటి విశ్వనాథములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అభివృద్ధికి సభ్యుల సహకారంతో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉండి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తనకి ఇంతటి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర జిల్లా మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులకు సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి టీ పండరి, కోశాధికారి చింత జనార్ధన్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భారీ నీటి ప్రవాహానికి కుప్పకూలిన

# ట్రాన్స్‌ఫార్మర్‌లు



**చిలప్ చేడ్, 09 అక్టోబర్ జనంసాక్షి :** మండలం లోని బండ పోతుగల్ గ్రామంలో గత 15 రోజులు క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా సింగూరు ప్రాజెక్ట్ నుండి భారీగా నీటి ప్రవాహం రావడంతో గ్రామ శివారులో వరదకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్సార్లు ఎక్కడికక్కడ పూర్తిగా ధ్వంసం అయ్యాయి నీటి ప్రవాహం తేరుకున్నాక పొలాల్లో పడి ఉన్న స్తంభాలను ట్రాన్సార్మర్లను చూసి రైతులు కన్నీటి పర్యంతమయ్యారు ప్రభుత్వ యంత్రాంగం చొరవతో విద్యుత్ అధికారులు తమను ఆదుకోవాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## 15న వీరశైవ లింగాయత్ కార్యవర్గం ఏర్పాటు

**వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు**



సంగారెడ్డి, అక్టోబర్ 9 (జనం సాక్షి) : ఈనెల 15న పటాన్ చెరువు పట్టణంలోని ఉమా మహేశ్వర ఆలయంలో సాయంత్రం 5 గంటలకు పటాన్ చెరువు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్ష కార్యవర్గ కమిటీని అధికారికంగా ఏర్పాటు చేయనున్నట్లు వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పేర్కొన్నారు. గురువారం పటాన్చెరు లో జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యవర్గాన్ని ఏర్పాటు చేయుటకు అడ్ హాక్ కమిటీ ఏర్పాటు చేశారు.

**కమిటీ సభ్యులుగా :** రామచంద్రపురం మండలం బస్వరాజ్, సుధాకర్, విజయ్.అమీన్పూర్ మండలం సింగితం జగదీశ్, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, పతి వినోద్, అభినవ్. పటాన్చెరు మండలం ఆకుల శంకరప్ప, పోచారం అశోక్, హనుమప్ప. జిన్నారం మండలం మాద్రి మల్లేశ్, ప్రసాద్, గుతాటి రమేష్ బీఎచ్ఈఎల్ కనక సిద్దేశ్వర్, కె. జగన్ లను ఎన్నుకున్నారు. ఈనెల 15న కార్యవర్గం ఏర్పాటుకు రామచంద్రపురం, పటాన్చెరు, అమీన్పూర్, జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని వీరశైవ లింగాయత్ సభ్యులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు ఉమామహేశ్వర్ టెంపుల్ చైర్మన్ శంకరప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ కమిటీ ఉప అధ్యక్షుడు అవంచ సుధాకర్, సంయుక్త కార్యదర్శి అంతప్ప గూడెం శివకుమార్, జాయింట్ సెక్రెటరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రైతులు దళారుల చేతిలో మోసపోకుండదు**

**చిలప్ చేడ్, 09 అక్టోబర్ జనంసాక్షి :** రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలని తాసిల్దార్ సహదేవ్



అన్నారు. చిలప్ చేడ్ మండలంలోని సోమక్కపేట సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం సీఈఓ పోచయ్యతో కలిసి తహసీల్దార్ సహదేవ్ గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతిలోపెట్టి మోసపోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు. ధాన్యాన్ని ఐకేపీ, సొసైటీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే అమ్ముకోవాలన్నారు. అలాగే రైతులు తమ ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.తూకం వేసిన వెంటనే రైతులకు తమ బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ సెంటర్ ఇన్ చార్జ్‌కు అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్నరకం వరి ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని తహసీల్దార్ సహదేవ్ సీఈవో పోచయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.


## మండల సమైక్య వివోఏల సమీక్ష సమావేశం

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాసరావు**



**చిలప్ చేడ్, 09అక్టోబర్ జనంసాక్షి :** మండలంలోని మహిళా సమైక్య సమీక్ష సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఉన్న మహిళా సంఘాలకి అవసరానికి అనుగుణంగా రావాల్సిన రుణాలని బ్యాంకు ద్వారా ఇప్పించడంలో ఎదుర్కొంటున్న సమస్యలపై కూలంకషంగా చర్చించడం జరిగింది. వాటికి శాశ్వత సమస్య దిశగా పరిష్కారం నిర్దేశించడం జరిగింది.గ్రామం వారీగా వివోఏ లను సంఘం వారీగా రుణ వితరణ గురించి సమీక్షించడం జరిగింది.అంతేకాకుండా మండలంలోని 387 సంఘాలలో ఉన్న 4045 మంది సభ్యురాలు తమ ఇంటి వద్ద లేదా పొలం వద్ద ఒక బహువార్షిక మొక్కని పెంచి మూడు సంవత్సరాలు పోషణ చేసి సమాజానికి అంకితం ఇవ్వాలనీ, నా మొక్క నా బాధ్యత అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వివో ఏ లకి మార్గం నిర్దేశకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితోపాటు ఏపీఎం మార్గం గౌరిశంకర్ సీసీలు పురుషోత్తం, వెంకటలక్ష్మి, శ్రీకాంత్, విజయలక్ష్మి, లక్ష్మణ్, అకౌంటెంట్ మానస, వివోఏలు సరిత, రేణుక, వీరమని, మాధవి, రమణి, మహేశ్వరి, మంగ, మంజుల, బాగయ్య పాల్గొన్నారు

## టై రోడ్డులో హై మాస్ట్ లైట్లు వెలిగించండి




**కృష్ణ, అక్టోబర్ 9 (జనం సాక్షి):** మండలం పరిధిలోని గుడేబల్లూర్ గ్రామ శివారులో టై రోడ్ నుండి యాదగిరి కి వెళ్లే ప్రధాన రహదారిలో హై మాస్ట్ లైట్లు వెలుగక పోవడం వల్ల స్థానికులు, వాహన దారులు, బాట సారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన చెందుతున్నారు. హై మాస్ట్ లైట్లు వెలుగాక దాదాపు మూడు నెలల కావస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదనీ వాపోతున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే మరమ్మతులు పనులు చేయాలని హై మాస్ట్ లైట్లు వెలిగించాలని ఎవిఎబి సురేంద్రబాబు, గ్రామస్తులు, కోరారు.

## నాగర్ కర్నూల్ జిల్లా సిగ్నల్ ఏర్పాటు గురించి సర్వే చేసిన అడిషనల్ ఎస్పి వెంకటేశ్వర్లు



నాగర్ కర్నూల్, అక్టోబర్ 9(జనంసాక్షి): నాగర్ కర్నూల్ టౌన్ నందు ట్రాఫిక్ సిగ్నల్స్ హైదరాబాద్ తరహాలో ఏర్పాటు చేసేందుకు గాను ఎక్కడెక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి అనే దానిమీద నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి మరియు ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్ తో కలిసి నాగర్ కర్నూల్ టౌన్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ లో పురోగతి సాధించడానికి, సిగ్నల్ ఏర్పాటు గురించి సర్వేను చేసి జిల్లాలో కొన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసే ఏరియాలను గుర్తించడం జరిగింది. వాటిలో శ్రీపురం రోడ్ గవర్నమెంట్ హాస్పిటల్, బస్టాండ్, నాగనూల్ మరియు ఇంకా కొన్ని ఏరియాలను గుర్తించడం జరిగింది.

## 11న హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవం



రాయికోడు, అక్టోబర్ 9,(జనం సాక్షి) మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవం ఈ నెల 11న నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు,ఈసందర్భంగా తేదీ10 న శుక్రవారం రాత్రి ఆలయ సన్నిధిలో భజన కార్యక్రమం 11న శనివారం ఉదయం ఆరు గంటల నుండి ఆంజనేయ స్వామికి అభిషేకం, హెూమము,హారతి అనంతరం ఆలయ సన్నిధిలో అన్నప్రసాద వితరణ గావించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు గ్రామ పెద్దలతోపాటు గ్రామస్తులు వివిధ గ్రామాల భజన మండలి భక్తులు ప్రతిఒక్కరు ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనగలరని తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ముదిరాజులంత పాల్గొందాం



నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి): ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 11న శనివారం రోజు జరిగే ఆర్ ఎస్ ఎస్ పద సంచలన కార్యక్రమంలో పట్టణంలోని ముదిరాజులంత పాల్గొనాలని ముదిరాజ్ సంఘం నిర్ణయించింది. జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య పట్టణ ఉపాధ్యక్షులు పల్లా వెంకట రాములు ప్రధాన కార్య దర్శి మల్లేష మాజీ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు గురు మేస్త్రి గారు కాకర్ల భీమయ్య వార్డు అధ్యక్షులు రాజు బోకుల రాజు జనార్దన్ లక్ష్మణ్ గోవింద్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 11 నుండి ఇర్ఫాని దర్గా ఉర్సు



సంగారెడ్డి టౌన్. అక్టోబర్ 9 (జనం సాక్షి) : హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హాబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హాబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు 11 నుండి రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. మొదటి రోజైన 11వ తేదీ సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందన్నారు. రెండవ రోజు 12వ తేదీ సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు కానున్నారని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు. కార్యక్రమంలో అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హాష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి పాల్గొన్నారు.

# నామాజీ బిజెపి నాయకులపై కేసు కొట్టివేత




నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9(జనం సాక్షి): బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగు రావు నామాజీ ఇతర 13 మంది బిజెపి నాయకులపై 2019లో నమోదు చేసిన కేసును మంగళ వారం కొడంగల్ జడ్జి కొట్టి వేశారు.అప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా కొడంగల్ నుంచి పోటీ చేసిన నాగు రావు నామాజీ ఇతర నాయకులు ఎన్నికల నిబంధనలు అతిక్రమించారని అధికారులు కేసులు నమోదు చేశారు.వాదోప వాదాలు విన్న జడ్జి కేసును కొట్టివెస్తు తీర్పు చెప్పారు.

# త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం



**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీ.శ్రీనివాస్ రెడ్డి**

న్యాల్ కల్, అక్టోబర్ 09, (జనం సాక్షి) : త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభం కానుందని పార్టీ శ్రేణులు అయోమయానికి, అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా, నియోజకవర్గం పార్టీ నాయకుల ఆదేశం మేరకు గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం, ప్రభుత్వానికి నాలుగు వారాల పాటు గడువు ఇవ్వడం కారణంగా తాత్కాలికంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు బ్రేక్ పడిందని, అంతమాత్రాన పార్టీ శ్రేణులు అధైర్య పడవద్దని సూచించారు. పార్టీ తాజామాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని, పార్టీని గెలిపించాలని కోరారు.

# ఘనంగా చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు



కౌడిపల్లి అక్టోబర్ 9,(జనంసాక్షి) : మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం కౌడిపల్లి లోని సుహాసిని రెడ్డి, నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సుహాసిని రెడ్డి తో కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం రెడ్డి, కౌడ శ్రీనివాస్ గుప్తా, మాటూరి శాఖయ్య, పుండరీకం గౌడ్, దుర్గా గౌడ్, సత్యనారాయణ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, మక్బుల్, వెంకటేష్ గుప్తా, వడ్ల కిష్టం, జగన్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎంలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి



**మానవపాడు, అక్టోబర్ 9 (జనం సాక్షి )** అలంపూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపియం,సీసీలుగా విధులు నిర్వహిస్తున్న మార్తమ్మ, జయమ్మ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, తెలంగాణ ఐ.కె.పి వి.ఓ.ఏ ఉద్యోగుల సంఘం సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షుడు డ్యామ్ అంజి డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు కి వివో ఏలు ఎమ్మెస్ ఓబి లతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. అలంపూర్ మండల మహిళా సమాఖ్యలో ఏపిఎం,సీసీలుగా విధులు నిర్వహిస్తున్న మార్తమ్మ, జయమ్మ లు వివోఏలు ఎంఎస్ఓబిలను వేధిస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఏపియం పర్మిషన్ లేనిదే కార్యాలయానికి రాకూ డదని అనుమతి తీసుకుని కార్యాలయంలోకి రావాలని, గ్రామాలకు వచ్చిన సందర్భంగా ప్రత్యేక వాహనం తీసుకొని రావాలని ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని,సీసీలకు సన్మానాలు చేయడం కోసం డబ్బులు, చీరలు ఇవ్వాలని,ఇతర బహుమతులు తీసుకురావాలని,మహిళా సంఘం పేరు మీద కాకుండా వివోఏల పేరు మీద చెక్కులు రాయాలని, మార్కెటింగ్ నుంచి వచ్చిన కమిషన్ ఎంఎస్సీలో వేయాలని, తమ బంధువులకు అనారోగ్యంగా ఉందని మహిళా సంఘం నుంచి డబ్బులు డ్రా చేయాలని, డిగ్రీ, బీఈడీ వంటి ఉన్నత చదువులు చదివిన వి ఓ ఏ లను తీసివేస్తామని అంటూ అనేక పద్ధతులలో నిరంతరం ఇబ్బందులకు గురి చేస్తున్నరని విమర్శించి ఆరోపించారు.
ఎమ్మెస్ ఓబి లను సైతం బ్యాంకర్ల ముందు అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా మహిళా సమాఖ్య పనులను చేయిస్తున్నారని ఎవరైనా ఈ ఆర్థిక, అధికార దర్పానికి వ్యతిరేకంగా మాట్లాడితే మిమ్మల్ని ఉద్యోగాలనుండి తీసేస్తామని,గ్రేడింగ్ చేయకుండా చేస్తామని,రూ 5000 రూపాయలు తీసుకునే మీరు రూ 70000 తీసుకునే నన్ను ప్రశ్నించే హక్కు ఎక్కడిదని బెదిరిస్తున్నారని, ఇలాగే ప్రశ్నిస్తే మీ పేర్ల మీద ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ,పురుష తేడా లేకుండా తీవ్ర, అసభ్య పదజాలంతో వ్యక్తిగతంగా దూషిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీఎం మార్తమ్మ సీసీ జయమ్మ లపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకొని వేధింపులు అరికట్టాలని,మరొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి,మండల సమాఖ్య అధ్యక్షురాలు శాలమ్మ వివో ఏలు ఆధాకర్, లక్ష్మి,రాధ,భూలక్ష్మి గంగన్న,లావణ్య,సీతమ్మ,గురు,ఫార్జానా, రియాజ్ బేగం, మంజుల, నరసింహ, జానకి రాముడు గద్వాల మండల అధ్యక్షుడు తిమ్మప్ప, సహాయ కార్యదర్శి వెంకటరామయ్య పాల్గొన్నారు.

# బ్యాంకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 9(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద నారాయణ పేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు లు కలిసి బ్యాంక్ ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా బ్యాంక్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించి, బ్యాంక్ కస్టమర్లకు పలు భద్రత పరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ బ్యాంక్‌లలో డబ్బు జమ, డ్రా చేసుకునే సమయంలో అపరిచితుల సహాయం తీసుకోవద్దు. మీ వ్యక్తిగత వివరాలు, ఓటిపి, ఏ టి ఎం పిన్ నంబర్లు ఎవరికీ చెప్పొద్దు అని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు గారు బ్యాంక్ సిబ్బందికి సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా నిర్ధారించుకోవాలని, బ్యాంకుల వద్ద సెక్యూరిటీ భద్రతా గార్డులు అప్రమత్తంగా ఉండాలని, అందర్నీ నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలు, బ్యాంక్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సీఐ ప్రజలను కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు..



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 09 : మద్దూర్ మండలంలోని మరుమాముల గ్రామంలోని ఎస్సి సామాజిక వర్గానికి చెందిన పెద్దలు, యువకులు కాంగ్రెస్ పార్టీ నేత, మర్మాముల శ్రీమంతుడు ఇప్ప నిష్కాంత్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలైన జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతు తెలిపి వారి విజయానికి కృషి చేస్తామని, భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి ప్రణాళికలో ఎస్సీ సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత ఉండబోతుందని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి కమాన్ యూత్ సహాయం

**చేర్యాల, అక్టోబర్ 09 (జనంసాక్షి)** చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన ఒగ్గు బీర్ల కళాకారుడు బైర స్వామి మృతి చెందిన విషయం తెలుసుకున్న కమాన్ యూత్ సభ్యులు గురువారం వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శిం. అనంతరం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు భాస్కర్, బండోజు వంశీ, సాతెల్లి భరత్, సాతెల్లి రాజు, సుంకోజు సదాశివ, మేకల అజయ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షిరాం వర్ధంతి

**మల్దకల్ అక్టోబర్ 9(జనంసాక్షి)**

మండల కేంద్రంలో బీఎస్పీ వ్యవస్థాపకుడు మానుశ్రీకాన్షిరాం 19 వ వర్ధంతి సందర్భంగా గురువారం కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గద్వాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరేష్,మల్దకల్ మండలం అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్ ఆధ్వర్యంలో జరుగగా బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు బండారిరాజ్ మాట్లాడుతూ నా ప్రజలు ఈ దేశంలో పాలితులుగా కాక పాలకులుగా ఉండాలి” అని అంబేద్కర్ కన్న కలల్ని సాఫల్యం చేశాడు మాన్యశ్రీ కాన్షీరామ్,ఎన్నో రోజులు, ఎన్నో నెలలు,ఎన్నో సంవత్సరాలు, ఎన్నో దశాబ్దాలు సాగిన రాజకీయ వ్యవసాయం,త్యాగశీలమైన ఆచరణ, నిరంతర శ్రమ, సంఘర్షణ, ఎన్నో అవమానాలు, కాన్షీరామ్ రాజీలేని పట్టుదల, అంబేద్కర్ ఆశయాల పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసం. బహుజన సమాజం పట్ల ఉన్న అమితమైన ప్రేమ, ఎన్ని అవరోధాలు, అడ్డంకులు ఎదురొచ్చినా ఎదురొడ్డి నిలబడగలిగిన శక్తి సామర్థ్యాలు, మొండితనం వీటన్నిటి వలన దళితులు రాజ్యాధికారాన్ని చవిచూడగలిగారు అని అన్నారు.



# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**వీపనగండ్ల,అక్టోబర్ 09 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎస్సై కే.రాణి మాట్లాడుతూ యువత నడుపుతున్నటువంటి వాహనాలపై సమావేశాన్ని నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా త్రిబుల్ రైడింగ్,మైనర్లు వాహనాలు నడపడం, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్లడం కనీసం అవగాహన లేకుండా వాహనాలను నడిపి రోడ్డుపై ప్రమాదాలకు గురి అవుతున్నారు అని అన్నారు. లైసెన్స్ లేకుండా,ముందు,వెనకాల నెంబర్ ప్లేట్,త్రిబుల్ రైడింగ్, మొబైల్ రీడింగ్,




అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే.రాణి ప్రజలకు తెలిపారు. అదేవిధంగా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇస్తే తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే https://www.ceir.gov.in వెబ్ సెట్ యాప్ లో ఫిర్యాదు చేస్తే వెంటనే స్థానిక పోలీసులు ఫోన్ ను స్వాధీనం చేసుకొని బాధితులకు తిరిగి అప్పగిస్తామని కే.రాణి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వనికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు

### బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**ఉర్కొండ, అక్టోబర్ 9 ( జనం సాక్షి )**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని బీసీలను రాజకీయం లబ్ధి కొరకు వాడుకుంటున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో తెలియజేశారు. ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూ మంత్రంగా వాదనలు వినిపించిందని జనార్దన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని,బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50% క్యాప్‌ను నిర్దేశించిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా..
రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, మండల నాయకులు ఆంజనేయులు,పరశురాం, రాములు,సందీప్ కుమార్, గోపి, కొమ్ము శీను, రేపాని శ్రీను,మల్లేష్, పూర్ణదీప్ రెడ్డి, రామాంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి బంద్‌ను విజయవంతం చేయండి..

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్

మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 09(జనం సాక్షి ):కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముందుకు వెళ్లకుండా వివిధ రకాలుగా అడ్డంకులు సృష్టించి రిజర్వేషన్ అమలు కాకుండా రెడ్డి జాగృతి వాళ్ల చే పిటిషన్లు వేయించి స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా కోర్టులో పిటిషన్లు వేసి 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా హైకోర్టు నుండి స్టే రావడానికి కారకులైన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ నేడు బంద్ కు పిలుపునిస్తున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వ్యాపార సముదాయాలు, సినిమా హాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బీసీల బందుకు సహకరించాలని అలాగే అన్నిపార్టీలలో ఉన్న బీసీ నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని బీసీ ల 42% బిల్లుకు మద్దతు తెలపాలని ఆయన కోరారు.




## దళిత మహిళ ప్రియాంక ఆత్మహత్య

# కేసులో చాల అనుమానాలు



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 9(జనం సాక్షి)**
దళిత మహిళ ప్రియాంక ఆత్మహత్య కేసులో చాల అనుమానాలు ఉన్నాయని పి డి ఎస్ యు గంజిపేటరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియాంక తల్లిదండ్రుల ఆరోపణ ప్రకారం ప్రియాంకకు అంబులెన్స్ లో ఇంజక్షన్ ఇచ్చింది ఎవరు? ఎందుకు ఇచ్చారు అనేది తెలియాలని అలాగే ప్రియాంకకు మేము న్యాయం చేస్తమని చాలామంది డబ్బులు తీసుకుని ఎలాంటి న్యాయం చేయలేదనే వార్తలు బయట వినిపిస్తున్నాయని వారిని కూడ విచారించి చర్యలు తీసుకోవాలని,అలాగే ఆమె కాల్ డేటా,బ్యాంక్

**- గద్వాల పోలీసుల మీద సంపూర్ణ విశ్వాసం ఉంది.**

**- కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలి.**

**- పి డి ఎస్ యు గంజిపేట రాజు**

లావాదేవీల పై తదితర విచారణ చేయాలని ఆమె ఆత్మహత్యకు ప్రేరేపణ చేసినా వారిని కూడ శిక్షించాలి. ఈకేసులో పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గంజిపేటరాజు కోరారు.



## గ్రామాల పరిశుభ్రతపై అవగాహన

మల్దకల్ అక్టోబర్ 9(జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి అరీఫుద్దీన్ ఆధ్వర్యంలో మల్దకల్ మండలం విఠలాపురం గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర పరిసరాల పరిశుభ్రత, అంటూ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు, పిల్లలకు,పెద్దలకు అంగన్వాడీలకు అందరికీ తమ పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఆఫీసర్, ఆశ కార్యకర్తలు, తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు ప్రసాద్,స్వామి,భూపతి, హజరత్ తమ ఆట పాటలతో అవగాహన కల్పించారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలన




**గట్టు, అక్టోబర్ 9 (జనం సాక్షి)**
గట్టు మండలం మండల కేంద్రంతోపాటు ఆలూరు గ్రామంలో గ్రామ పంచాయతీల దగ్గరనామినేషన్ కేంద్రాలను గురువారం డిఎస్పి మొగులయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమవళిని పాటించాలి. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కేటీ మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్తు ఘాతంతో మృతి చెందిన జహంగీర్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ టౌన్, అక్టోబర్ 09(జనం సాక్షి ):** మహబూబ్ నగర్ హబీబ్ నగర్ కు చెందిన జహంగీర్ 10 నెలల క్రితం స్థానిక అలీస్ మార్ట్ వద్ద విద్యుత్ ఘాతం తో మృతి చెందారు. విద్యుత్తు శాఖ అధికారులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. విద్యుత్తు శాఖ అధికారులు మృతుని కుటుంబానికి 4 లక్షల 50 వేల రూపాయలు ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. అందుకు సంబంధించిన చెక్కును గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ సాదతుల్లా, మైబు మరియు విద్యుత్తుశాఖ అధికారులు పాల్గొన్నారు.

